మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :101 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 07-09-2024 పేజీలు :4 వెల : 2రూ



# వరద బాధితులకు
## కేంద్రం తక్షణ సాయం అందించాలి

- ఏపీతో సమానంగా తెలంగాణకు నిధులు ఇవ్వాలి
- ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.5438 కోట్ల నష్టం
- విపత్తు నిధుల వినియోగం నిబంధనలు సడలించాలి
- కేంద్ర మంత్రి శివరాజ్? సింగ్? చౌహన్‌తో ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరద బీభత్సంతో అపార నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్? సింగ్? చౌహన్ గారికి వివరించారు. రాష్ట్రంలో వరద నష్టం దాదాపు రూ. 5,438 కోట్లు ఉంటుందని ప్రాథమిక అంచనా వివరాలను తెలిపారు. పూర్తి అంచనాల తర్వాత ఈ నష్టం మరింత పెరిగే అవకాశముందని చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రి శ్రీ చౌహన్, బండి సంజయ్ కుమార్ గార్లతో ముఖ్యమంత్రి సచివాలయంలో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారు, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు గారు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, వెంట ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గారు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించడంతో భారీ ప్రాణ నష్టం తప్పిందని, కానీ వరద నష్టం భారీగా జరిగిందని పవర్ పాయింట్ ద్వారా వాటి వివరాలను తెలియజేశారు. వరద ప్రభావిత జిల్లాల్లోని గ్రామాల్లో బాధిత కుటుంబాలు కోలుకోలేని విధంగా నష్టపోయాయని, ఇప్పటికీ ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని సీఎం చెప్పారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున వరద బాధిత కుటుంబాలకు రూ. 10 వేలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. విపత్తు నిధులను రాష్ట్రాలకు విడుదల చేసే విషయంలో ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వం సడలించాలని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వంద శాతం ఎస్డీఆర్ఎఫ్ నిధులు రాష్ట్రాలు వినియోగిస్తేనే, శాశ్వత మరమ్మతు పనులకు ఎన్డీఆర్ఎఫ్ నిధులు వాడుకోవాలనే నిబంధన విధించారు. గతంలో ఉన్నట్లుగా ఈ నిబంధనను సడలించాలని ముఖ్యమంత్రి గారు కోరారు.

## 'వారంలో డీఎస్సీ ఫలితాలు..




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబర్ 6: తెలంగాణలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం త్వరలో మరో డీఎస్సీ నోటిఫికేషన్ జారీచేయనున్నట్లు ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గతంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ఉపాధ్యాయులకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా.. తమ ప్రభుత్వం పరిష్కరించడానికి సిద్ధంగా ఉందని మంత్రి భట్టీ తాజాగా మరోమారు చెప్పారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో సెప్టెంబరు 5న రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భట్టీ, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సుమారు 150 మంది ఉత్తమ టీచర్లను సత్కరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ..విద్యారంగానికి, ఉపాధ్యాయులకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గత పదేళ్లలో ఉపాధ్యాయులు పదోన్నతులు లేక, బదిలీలు జరక్క ఇబ్బంది పడ్డారని, సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం 45 వేల మంది ఉపాధ్యాయులను బదిలీ చేయడంతో పాటు మరో 30 వేల మందికి పదోన్నతులు కల్పించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఈ పరీక్ష ఫలితాలు వారం రోజుల్లో వస్తాయన్నారు. అనంతరం త్వరలోనే మరో 6 వేల పోస్టులకు ఉద్యోగ ప్రకటన ఇవ్వడానికి భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చాలా చోట్ల పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో టీచర్లే శుభ్రం చేసుకున్న సందర్భాలున్నాయన్నారు. ఈ పరిస్థితి తొలగించేందుకు ఈ విద్యా సంవత్సరంలోనే శానిటేషన్ సిబ్బంది నియామకానికి తమ ప్రభుత్వం రూ.136 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, దానిపై సెప్టెంబర్ 5వ తేదీన జీవో జారీ చేసినట్లు తెలిపారు. కాగా ఇప్పటికే డీఎస్సీ పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థుల కోసం ఏ క్షణమైనా డీఎస్సీ ఫైనల్ కీని అందుబాటులోకి తీసుకు వచ్చే అవకాశం ఉంది. డీఎస్సీ ప్రాథమిక 'కీ'లపై ఏకంగా 28 వేలకుపైగా అభ్యంతరాలు రావడంతో ఫైనల్ కీ పట్ల సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు : సీఎం రేవంత్ రెడ్డి




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ : వినాయక చవితి పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వాడ వాడల వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాలన్నారు. ఈ నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను సీఎం ఆదేశించారు. ఈ ఏడాది వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తుందని సీఎం ఇప్పటికే ప్రకటించారు.

## నోట్లో నాగుపాముతో స్నేక్ క్యాచర్ రీల్స్..



**నమస్తే హైదరాబాద్ :** స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉంటే చాలు.. ఎక్కడ పడితే అక్కడ సెల్ఫీలు, రీల్స్ చేస్తూ హడావుడి చేస్తుంటారు చాలా మంది. ఒక రకంగా చెప్పాలంటే.. స్మార్ట్ ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరూ ఎక్కడికి వెళ్లినా ఒక సెల్ఫీ రిలీజ్ చేయటం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. కొత్త ప్రదేశాలకు వెళ్లినా, ఫంక్షన్లకు వెళ్లినా, గుడికి వెళ్లినా సెల్ఫీలు తీసుకోవడం సోషల్ మీడియాలో పెట్టడం ట్రెండ్‌గా మారిపోయింది. అలాగని కొందరు అతి చేస్తుంటారు. ప్రమాదకర పులులు, సింహాలతో, పాములతోనో సెల్ఫీలు తీసుకోవాలని ట్రై చేస్తుంటారు. తెలిసి ఇరకాటంలో పడుతుంటారు.. ఇక్కడో యువకుడు అలాంటి పనినే చేశాడు. నిజామాబాద్ జిల్లా బాన్సువాడకు చెందిన స్నేక్ క్యాచర్ పాముతో సెల్ఫీ తీసుకోబోయి ప్రాణాల మీదకు తెచ్చుకున్నాడు.బాన్సువాడ మండలం దేశాయిపేట్ గ్రామంలో ఈ విషద ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పాములు పట్టే మోచి శివరాజు అనే 18ఏళ్ల యువుడు పాముకాటుతో మృతిచెందాడు. శివరాజు తండ్రి మోచి గంగారం పాములు పట్టేవాడు. ఈక్రమంలోనే ఆ విద్య తన కొడుకుకి కూడా నేర్పించారు. ఈ నేపథ్యంలోనే తండ్రి పామును పట్టి కొడుకు ఇచ్చాడు..దాంతో శివరాజ్ సెల్ఫీ కోసం ప్రయత్నించాడు. దానికోసం ఏకంగా పామును నోట్లో పెట్టుకొని ఫోటోకు, వీడియోలకు ఫోజులివ్వడం మొదలుపెట్టాడు..

## తెలంగాణ ఉద్యమకారుడు
# జిట్టా కన్నుమూత



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీలో విషాదం నిండింది. తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి శుక్రవారం ఉదయం మరణించారు. ఆయన బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ 2 నెలలకుపైగా హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించి ఇవాళ ఉదయం ప్రాణాలు విడిచారు.జిట్టా మరణ విషయాన్ని కుటుంబ సభ్యులు నిర్ధారించారు. ఆయన స్వగ్రామమైన భువనగిరికి బాలకృష్ణారెడ్డి పార్థివ దేహాన్ని తరలిస్తున్నారు. ఇవాళ సాయంత్రం లేదా రేపు ఆయన అంతక్రియలు జరగనున్నాయి. ఉద్యమకారుడి మృతి పట్ల గులాబీ నేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## 9 నెలల కాంగ్రెస్ పాలనలో మహిళలపై 1900 లైంగికదాడులు: హరీశ్ రావు



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: రాష్ట్రంలో హత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయని మాజీ మంత్రి హరీశ్‌రావు (%ఝుతీఱంష్ట్ర ఝశీ%) విమర్శించారు. తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో మహిళలపై 1900 లైంగికదాడులు జరిగాయని చెప్పారు. ముఖ్యమంత్రి వద్దే హోం శాఖ ఉన్నప్పటికీ.. ప్రతి రోజూ 2 హత్యలు, 4 మానభంగాలు అన్నట్టుగా పరిస్థితి తయారయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు నేతృత్వంలోని తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కోవా లక్ష్మి, ముఠా గోపాల్‌తో కూడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే బృందం హైదరాబాద్ గాంధీ దవాఖానలో చికిత్స పొందుతున్న ఆదివాసీ మహిళను పరామర్శించింది. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో మహిళలకు భద్రత కరువైందన్నారు. బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం

2లో

# 9 నెలల కాంగ్రెస్ పాలనలో మహిళలపై 1900 లైంగికదాడులు: హరీశ్ రావు

ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో మహిళల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు.గత పదేండ్లు తెలంగాణను కేసీఆర్ అద్భుతంగా పరిపాలించారు. శాతిభద్రతలను పటిష్టంగా అమలు చేశారు. ఇప్పుడు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రతిష్ఠ మసకబారుతున్నదని చెప్పారు. స్మగుల్డ్ వెపన్స్ బయటపడుతున్నాయి. ఒకప్పుడు బీహార్‌లో ఉండే నాటు తుపాకులు.. తెలంగాణలో రాజ్యమేలుతున్నాయి. కేంద్ర హోంశాఖ జోక్యం చేసుకుని రాష్ట్రంలో రక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. పోలీసులను ప్రభుత్వం పనిచేయనీయట్లేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఫేక్ ఎన్‌కౌంటర్లు చేస్తున్నదని ఆరోపించారు. వరద విపత్తు సహాయం అందించడంలో, లా అండ్ ఆర్డర్, రుణమాఫీ, విద్యా వ్యవస్థను నడిపించడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. మొత్తానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని విమర్శించారు. ఎంత సేపూ ప్రతిపక్షాలను వేధించడం, అక్రమ కేసులు పెట్టడం తప్ప పాలనను గాలికి వదిలేశాడన్నారు. మహిళను పరామర్శించడానికి సీఎం రేవంత్‌కు సమయం దొరకడం లేదా అని ప్రశ్నించారు. కాగా, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహిళలపై దాడులు జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి కనీసం స్పందించడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో మహిళలకు భద్రత లేదు, భరోసా లేదని విమర్శించారు.

# అర్ధరాత్రి వేళ కాజీపేట పరిసరాల్లో సిపి ఆకస్మిక తనిఖీ



కాజీపేట్ సెప్టెంబర్ 6 (నమస్తే హైదరాబాద్) వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం అర్ధరాత్రి కాజీపేటలోని విష్ణుపురి, సోమిడి, రైల్వే స్టేషన్ల ప్రాంతాలను ఆకస్మికంగా సందర్శించారు. ప్రధానంగా శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తూ చర్యల్లో భాగంగా స్థానిక పోలీసులు చేపడుతున్న పోలీస్ పెట్రోలింగ్ తీరుతెన్నులతో పాటు, ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మద్యం షాపులు, ఇతర వ్యాపార సంస్థలు పాటిస్తున్న సమయపాలనపై పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు ఎస్ఐ ఎమ్. ఐలయ్య



నాగారం నమస్తే హైదరాబాద్ (సెప్టెంబర్ 6)గణేష్ ఉత్సవాలలో భాగంగా శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నాగారం ఎస్సై ఎమ్. ఐలయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టువారి ఉత్తర్వులు మరియు వాయిస్ పొల్యూషన్ రెగ్యులేషన్ అండ్ కంట్రోల్ రూల్స్‌మరియు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 ప్రకారం, మీరు మీకు గల %ణజీ% ను 07.09.2024 రోజు నుండి జరగబోయే గణేశ్ ఉత్సవాలలో మరియు నిమజ్జనం రోజున కానీఎట్టి పరిస్థితులలో నిబంధనలను ఉల్లంగించి ప్రజల ఆరోగ్యం మరియు ప్రజాశాంతినిదెబ్బ తీసే విధముగా మీరు ఉత్సవాలకు %ణజీ% లను ఉపయోగించరాదు అని,ఒకవేళ మీరు ఇట్టి నిబంధనలు ఉల్లంగించి శబ్ద కాలుష్యానికి పాల్పడి ప్రజా భద్రతకు శాంతికి భంగం కలిగిస్తే డిజే ఉపయోగించిన వారిపైన, మరియు యజమానుల పైన,చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని నాగారం మండల గణేష్ ఉత్సవ కమిటీలకు తెలియచేశారు. ప్రజలంతా శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని మండల ప్రజలకు సూచించారు.

# సీఎం సహాయనిధికి ప్రముఖుల విరాళాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 6 : వరద బాధితులను ఆదుకోవడం కోసం సీఎంసహాయ నిధికి పలువురు ప్రముఖులు విరాళాలు అందజేశారు. సచివాయంలో సీఎం రేవంత్‌రెడ్డిని పలు కంపెనీలకు చెందిన ప్రముఖులు శుక్రవారం కలిసి విరాళాలు అందజేశారు. జీఎంఆర్ గ్రూపు రూ.2.50 కోట్ల చెక్కును అందజేశారు.కెమిలాయిడ్స్ కంపెనీ చైర్మన్ రంగరాజు, శ్రీచైతన్య విద్యాసంస్థలు, విర్కోఫార్మా, అపోలో హాస్పిటల్ జేఎండీ సంగీతారెడ్డి, ఆర్‌వీఆర్ ప్రాజెక్ట్ ఎండీ రాయల రఘు రూ. కోటి చొప్పున విరాళం అందజేశారు. ప్రొటెం మాజీ చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి రూ. 2 లక్షల విరాళం అందజేశారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆదర్శ్‌రెడ్డికి ఈ చెక్కులు ఇచ్చారు. రూ.లక్ష తెలంగాణకు, రూ. లక్ష ఆంధ్రప్రదేశ్‌కు అందజేయాలని సూచించారు.

# గణపతి దీక్ష తీసుకున్న వందలాది మంది భక్తులు

## దీక్షా స్వాములతో కిక్కిరిసిన దేవాలయము



కాజిపేట్, సెప్టెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్) తెలంగాణ గణపతి గా ప్రసిద్ధి చెందుతున్న శ్వేతార్క మూలగణపతి దేవాలయంలో ఈ రోజు వందలాది మంది భక్తులు గణపతి ఏకాదశ దీక్షను తీసుకోవడం జరిగింది. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన ఈ దీక్షా కార్యక్రమము పగలు 2గంట వరకు కొనసాగింది. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన వందలాది మంది భక్తులు ఈరోజు దీక్ష తీసుకొన్నారు. బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణశర్మ, బ్రహ్మశ్రీ



అయినవోలు సాయికృష్ణశర్మ ఆధ్వర్యంలో భక్తులు ఈ గణపతి మాలధారణను చేయడం జరిగింది. ఒక భక్తురాలు ఆ శ్వేతార్క గణపతి దేవాలయం చాలా మహిమ గురించి తెలుసుకుని సింగపూర్ నుండి వచ్చి దీక్షను తీసుకున్నారు. ఆమె మాట్లాడుతూ ఎంతో పరిశోధన చేసి భారత దేశం లో ఎక్కడ దీక్ష తీసుకోవటం వల్ల మంచి ఫలితాలు ఉంటాయో తెలుసుకొని కాజీపేట మోనే శ్వేతార్క గణపతి క్షేత్రంలో దీక్ష తీసుకునే అదృష్టం అందరికీ కలగదని, ఈరోజు దీక్ష తీసుకున్న వారందరికీ సంకల్పసిద్ధి తప్పక కలుగుతుందని తెలుసుకొని, గణపతి దీక్ష తీసుకున్నట్లు తెలిపారు. రాధాక్రిష్ణ శర్మ మాట్లాడుతూ గణపతి దీక్ష వలన మానవునికి బుద్ధి కుశలత, ఏకాగ్రత ఏర్పడుతుందని, తలచిన పనులు నెరవేరుతాయని తెలియజేశారు. ఊరూరా మంటపాలు ఏర్పాటు చేసే వారందరూ గణపతి దీక్షలు తీసుకోవాలని దీక్షలో గణపతికి పూజా ఆరాధనలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని కనుక గణపతి దీక్ష ప్రతి ఒక్కరూ తీసుకోవాలని తెలిపారు. దేవాలయంలో గణపతి దీక్షా స్వాములు మరియు భక్తులు అధిక మొత్తంలో హాజరు కావడంతో దేవాలయం కిక్కిరిసి పోయింది దేవాలయంలో ఈరోజు దీక్షాస్వాములకు బిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ శ్వేతార్క గణపతి స్వామి వారికి బ్రహ్మశ్రీ త్రిగుళ్ల శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకారం చేయడం జరిగింది.

# ఫోన్ పోతే..సి.ఇ. ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ, సెప్టెంబర్ 6 (నమస్తే హైదరాబాద్) సెల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని తక్షణమే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాధీనంకు సంబంధించి సిసిఎస్ పోలీసుల ఆధ్వర్యంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల ను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దొంగతనం కాని పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 7427 సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా ఇందులో 3998సెల్ ఫోన్లను గుర్తించి అందులో ఇప్పటి వరకు 2846 సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్ యజమానులకు అందజేయడం జరిగిందని. గత వారంరోజులుగా సిసిఎస్ పోలీసులు శ్రమించి మరో 102 కు పైగా సెల్ ఫోన్ల ను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని.సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి- కమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ. ఆర్ పోర్టల్ (https://www.ceir.gov.in) నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ అబ్బయ్య, ఐటీ కోర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్, ఎ. ఎస్. ఐ గోపాల్ రెడ్డి, ఐటీ కోర్ హెడ్ కానిస్టేబుల్ మాధవరావు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్ళు శ్రీనివాస్, మేఘనాధ్, నర్సింహులు, రవీంద్రవారితో పాటు ఐటీ కోర్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# సీసీ రోడ్లు, భూగర్భ డ్రైయినేజీ, బీటీ రోడ్లు పనులకు శంకుస్థాపన చేసిన కొండల్ రెడ్డి



ఘట్కేసర్ ఆగస్టు 6 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గూడా సాధారణ నిధులు అంచనా వ్యయం దాదాపు 22.50 సీసీ రోడ్లపనులకు , యంనం పెట్ లో సాదారణ నిధులు అంచనా వ్యయం దాదాపు 15 లక్షల అంచనా వ్యయం తో భూగర్భ డ్రైయినేజీ పనులకు, అన్నోజిగుడా ఎన్టీపీసీ చౌరస్తా వద్దనుండి రాజీవ్ గృహ కల్ప కాలనీ వరకు సాధారణ నిధులు అంచనా వ్యయం 30 లక్షలతో బీటీ రోడ్డు పనులకు ,మొత్తము 67లక్షల 5వేల అంచనా వ్యయం తో నిర్మిస్తున్న పనులకు శంకుస్థాపన చేసిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో దశల వారిగా మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తున్నమని, ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కౌన్సిలర్లు గోంగళ్ళ మహేష్, నార్రి దానలక్ష్మి కష్యయ్య, సింగిరెడ్డి సాయి రెడ్డి, సర్పి రవీందర్ గౌడ్, ఏ ఈ మహిపాల్, నాయకులు నల్ల వెల్లి శేఖర్ ముదిరాజ్, భైరా ఐలయ్య, కె ఎం రెడ్డి,జితేందర్ నాయక్, గోంగళ్ళ బలేశ్,ప్రభాకర్,ఉపేందర్, నర్సయ్య,బొక్కా బుచ్చి రెడ్డి, పి శేఖర్ గౌడ్,రాజు, రాజా రమేష్,జగదీష్,రాజేశ్వర్ రెడ్డి, అర్జున్ యాదవ్, మురళి ముదిరాజ్,అశోక్, తిలక్ నాయక్, ఉసికె రాఘవెందర్, శ్రీధర్ గౌడ్ మహిందర్ నాయక్, వేణుమాధవ్యత్య నారాయణ, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 9 న వికలాంగుల తో అవగాహన సదస్సు

నమస్తే హైదరాబాద్ : నాగర్ కర్నూల్ జిల్లా లోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రము లో నీ మహిళ సమాఖ్య భవనం లో కొల్లాపూర్ కోర్టు సివిల్ జడ్జి అర్ వి ఎస్ ఎస్ మిధాన్ తేజ అధ్యక్షత న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్యారా లీగల్ వాలంటీర్ లు ఎం శ్రీనివాస్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగులు అందరు 9 వ తేదీ న ఉదయం 8.00 గంటలకి సమావేశం కి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి

## తుంగతుర్తి సిఐ శ్రీనివాస్ నాయక్




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 06: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కమిటీ మెంబర్లకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి అని తుంగతుర్తి సి.ఐ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈనెల 7 నుంచి ప్రారంభమయ్యే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ మండపాల ఏర్పాటుకు ఉత్సవాల నిర్వహణకు అనుమతి తప్పనిసరిగా పోలీస్ పోర్టల్ టిఎస్ పోలీస్.గౌట్.ఇన్ అనే వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాలని ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని వినాయక చవితి సందర్భంగా మండపాల వద్ద పాటించవలసిన నిబంధనలు తీసుకోవాలని విగ్ర ప్రతిష్టకు పందిళ్లు మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి అట్టి వివరాలు పోలీస్ స్టేషన్లో లేదా ఆన్లైన్లో అనుమతి కొరకు అప్లై చేసుకోవాలని తెలిపారు. బలవంతపు చందాలు వసూలు చేయరాదు దర్శనాలకు టికెట్లు పెట్టకూడదు ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడితే డయల్ 100 కి ఫిర్యాదు చేయవచ్చు పర్యావరణ పరిరక్షణలో భాగంగా వీలైనంత మేరకు ప్లాస్టర్ ఆఫ్ కృత్రిమ రంగులు ఉపయోగించిన విగ్రహాలను కొనుగోలు చేయవద్దు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో గణపతి మట్టి విగ్రహాల పంపిణీ



కాజీపేట సెప్టెంబర్ 6 (నమస్తే హైదరాబాద్) పీస్ కమిటీ ఆధ్వర్యంలో కాజిపేట్ ప్రభుత్వ పాఠశాల నందు దాదాపు 200 మట్టి విగ్రహాల పంపిణి చేయడం జరిగింది.కాజిపేట్ సీఐ సుధాకర్ రెడ్డి ముఖ్య అథితిగా వచ్చి విద్యార్థులకు మట్టి విగ్రహాల పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ సర్వర్ ,షేక్ మహమూద్, షేక్ హబీబ్, పిట్టల కళ్యాణ్, పర్వీన్, సజ్జు,బాబా తధితర్లు పాల్గొన్నారు ,, ముస్లిం కమ్యూనిటీ పెద్దలు,సభ్యులు,పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాలు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ...



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. శుక్రవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్, కృషి నగర్ నుండి దీప్తి శ్రీ నగర్ కనెక్టివిటీ రోడ్డు, శ్రీ లక్ష్మీ వెంకట నగర్ కాలనీ నుండి మక్త మహబూబ్ పెట్ కనెక్టివిటీ రోడ్డు, శ్రీల గార్డెన్స్ కాలనీ,శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలలో రూ. 1 కోటి 53 లక్షల రూపాయల అంచనావ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకుశక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మట్టి విగ్రహాలుపంపిణీ చేసిన కార్పొరేటర్ జక్కులదంపతులు



కాజీపేట , సెప్టెంబర్ 6 (నమస్తే హైదరాబాద్) కాజీపేట పట్టణం, 62వ డివిజన్ సోమిడి కార్పొరేటర్ జక్కుల స్వగృహం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన జక్కుల దంపతులు జక్కుల రమరవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్ అనంతరం ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల మాట్లాడుతూ చెరువులను, ప్రకృతిని కాపాడుకోవడం మన బాధ్యత ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు పర్యావరణాన్ని ఎక్కువగా హానికరమని, పర్యావరణ హితాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించి, మట్టి గణపతిని పూజించాలి పర్యావరణాన్ని పరిరక్షించాలి అని తెలిపారు... ఈ కార్యక్రమంలో నీలక్క, ఆశవర్కర్ మహేశ్వరి, నాగలత, లావణ్య, రమ్య, శ్రీవాణి, భరత్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, పలుయూత్ సభ్యులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి రైతు సహకార సంఘాన్ని జిల్లాలోనే అభివృద్ధికి ముందంజలో ఉంచాలి

## ఉమ్మడి నల్లగొండ డిసీసీబీ డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 06: ఉమ్మడి జిల్లాలోనే తుంగతుర్తి సొసైటీని అన్ని రంగాల్లో ముందుంచేందుకు పాలకవర్గం కృషి చేయాలని డీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు సొసైటీ సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీలో సొసైటీలో 830 మంది రైతులకు గాను రూ.5కోట్ల 8 లక్షలు మంజూరైనట్లు ఇందులో 460 మంది రైతులకు గాను రూ. 3కోట్లకు పైగా రుణమాఫీ పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన రైతులందరికీ ఐదు రోజుల్లో రుణమాఫీ పంపిణీ చేసేందుకు సిబ్బంది పనిచేస్తోందన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, డీఏపీ సకాలంలో అందిస్తున్నామన్నారు. పాలకవర్గ సభ్యులు రైతులందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత ఉపేందర్, సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎలగందుల రామచంద్రు, భిక్షం రెడ్డి, మజీద్, పులుగుజ్జ యాకయ్య, చాంప్లా, ఈదప్ప, రామనర్సమ్మ, పూలమ్మ, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితం కోసం మట్టి గణపతులనే పూజిద్దాం:

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణిలి
- కమీషనర్ తో కలిసి మట్టి వినాయక ప్రతిమల అందజేత.



హనుమకొండ సెప్టెంబర్6 (నమస్తే హైదరాబాద్) పర్యావరణ హితం కోసం మట్టి గణపతులనే పూజిద్దామని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమల అందజేత కార్యక్రమానికి కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే తో కలిసి పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తను మేయర్ గా ఎన్నికైన నాటి నుండి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి సహకారంతో బల్దియా వ్యాప్తంగా అన్ని డివిజన్ లలో మట్టి వినాయక గణపతి విగ్రహాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని పండుగల విశిష్టతలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని అందుకే ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సుహృద్భావ వాతావరణం లో మట్టి గణనాథులను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారం అవుతామని ఈ సందర్భంగా మేయర్ హితవు పలికారు. అనంతరం మేయర్ కమిషనర్ చేతుల మీదుగా మట్టి వినాయక ప్రతిమల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, సెక్రటరీ విజయలక్ష్మి టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, టీ ఎం సి రమేష్, సివోలు ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్,ఖాజాగూడలో ఎమ్మెల్యే గాంధీ,అధికారులతో కలిసి పర్యటించిన జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : శేరిలింగంపల్లిలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి అధికారులను ఆదేశించారు. .బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి,డీసీ మోహన్ రెడ్డి కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, సంబంధిత అధికారులతో పర్యటించి చేపట్టనున్న ప్రతిపాదిత అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె శ్రీదేవి థియేటర్ నుండి అమీన్‌పూర్ రోడ్డు వరకు, అదేవిధంగా ఖాజాగూడ ఐఐఐటి జంక్షన్ల అభివృద్ధి, లింగంపల్లి ఆర్ యు బి ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అధికారులు ప్రతిపాదిత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ముఖ్యమైన రోడ్డు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. వివిధ విభాగాల అధికారుల మధ్య సమన్వయంతో పని చేయాలనీ కమిషనర్ ఆమ్రపాలి పేర్కొన్నారు. ఈ పనులు ద్వారా ప్రజల రవాణా వ్యవస్థను మెరుగుపరచడం, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తిరునని, ప్రజల సౌకర్యార్థం ,ప్రజావసరాల దృష్ట్యా శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రోడ్డు త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని, లింగంపల్లి బ్రిడ్జి పనులకు శాశ్వత పరిష్కారం చూపుతామని ,రోడ్డు విస్తరణలో భాగంగా ఎలక్ట్రికల్ స్తంభాలు స్థాన భ్రంశం త్వరితగతిన చేపట్టాలని, ఎలక్ట్రికల్ అధికారులను ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ శంకర్ నాయక్ ఈఈ రాజు, డీఈలు శిరీష, దుర్గ ప్రసాద్, స్రవంతి, ఏఈ సంతోష్ రెడ్డి , ఏ ఎం ఓ హెచ్ రవి కుమార్ , స్ట్రీట్ లైట్స్ ఈఈ మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి , సందీప్ రెడ్డి, అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ఎఫ్సీబా రాణి

ఘట్కేసర్ ఆగస్టు 6 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, చౌదరిగూడ లోని సెయింట్ పాల్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి. ఎఫ్సిబా రాణిని, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు పురస్కారం వరించింది. ఈమే ప్రభావశీయురాలైన ఉపాధ్యాయురాలుగా రాణిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తూ బోధనలో ఆదర్శవంతమైన ప్రతిభను కనబరిచినందుకుగాను, తెలంగాణ ప్రభుత్వం గుర్తించి, జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా 2024 పురస్కారం అవార్డు ప్రకటించింది. విద్యార్థులకు బోధనలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా మరియు వ్యాపార రంగాల్లో తీర్చిదిద్దడంలో కట్టుదిట్టమైన శ్రద్ధ తీసుకుని, వారికి విద్యా బోధనలు అందించి, అందరికీ ఆదర్శంగా నిలిచారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం పాట్రూ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయ కుమారి కలిసి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందించి, ఎఫ్సీబా రాణి ని అభినందిస్తూ విద్యా రంగంలో వీరి సేవలు విద్యార్థులకు ఇంకా గొప్పగా అందించాలని, అదేవిధంగా ఎఫ్సీబా రాణిలా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థిని, విద్యార్థుల పై ఆసక్తి చూపించి, విద్యా రంగంలో వారికి సేవలందించాలని ఆయన అన్నారు.



# తెలంగాణ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణ రెడ్డి కి నివాళులు అర్పించిన శ్రీ మంద కృష్ణ మాదిగ

- తెలంగాణ కోసం జిట్టా బాలకృష్ణ రెడ్డి చేసిన సేవ,త్యాగం మరువలేనివి..
- తెలంగాణ రాష్ట్రం కోసం సొంత ఆస్తులను కరిగించి ఉద్యమాన్ని నిలబెట్టిన జిట్టా..
- జిట్టా చేసిన సేవలకు , త్యాగాలకు తగిన గుర్తింపు రాలేదు- మంద కృష్ణ మాదిగ.





నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించిన నాయకుడు తెలంగాణ ఉద్యమాన్ని భుజాల ఎత్తుకున్న నలుగురైదుగురు నాయకులలో కీలకమైన వ్యక్తిగా ఉన్న జిట్టా బాలకృష్ణ రెడ్డి మృతి ప్రజలకు తీరనిలోటని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు . తీవ్ర అనారోగ్యంతో ఈ రోజు ఉదయం మృతి చెందిన జిట్టా బాలకృష్ణ రెడ్డి భౌతిక దేహానికి భువనగిరి పట్టణం లో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ సాధనే లక్ష్యంగా తన జీవితాన్ని వెచ్చించి ఉద్యమాన్ని ముందుకు నడిపించాడు. ఉద్యమం ఉధృతంగా నడుస్తున్న సమయంలోనే యువజన జేఏసీ చైర్మన్ గా యువతి, యువకులను పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వాములు చేసి తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో అతి కీలకమైన పాత్ర పోషించడం జరిగింది. అలాగే సామాజిక న్యాయం పట్ల పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండి ఎమ్మార్పీఎస్ తీసుకున్న సామాజిక తెలంగాణ ఉద్యమానికి మద్దతును ఇవ్వడం జరిగింది. తెలంగాణ ఉద్యమానికి ముందు తెలంగాణ ఉద్యమం తర్వాత తెలంగాణ పేరుతో ఉన్న నాయకులందరూ ఆస్తులు, అంతస్తులు పెంచుకుంటూపోతే తెలంగాణ కోసం ఆస్తులు కరిగించి ఉద్యమాన్ని నిలబెట్టిన ఏకైక వ్యక్తి జిట్టా బాలకృష్ణ రెడ్డి అని అన్నారు. తెలంగాణ ఉద్యమం ముందుకు నడుస్తున్న క్రమంలో ఎంతోమందికి చేయూతనివ్వడమే కాకుండా ప్రజలకు ఎక్కడ ఏ సమస్య ఏ తలెత్తినా, ఏ కష్టం వచ్చినా నేనున్నా అంటూ అండగా నిలబడి తన వంతు సహాయ సహకారాలు సహకారాలు అందించేవాడు. తెలంగాణ ఉద్యమాన్ని నిలబెట్టుకున్న నలుగు, అయిదుగురు ప్రముఖుల్లో బాలకృష్ణారెడ్డి కీలకమైన వ్యక్తిగా ఉన్నాడని అన్నారు. తెలంగాణ కోసం ప్రజల కోసం ఇంతటి సేవ చేసిన వ్యక్తికి ఎన్నో త్యాగాలు చేసి ఉద్యమాన్ని నిలబెట్టిన వ్యక్తికి అనుకున్నంత స్థాయిలో గుర్తింపు రాకపోవడం బాధాకరం. అయినప్పటికీ నీతిగా నిజాయితీగా ప్రజల పక్షాననే జిట్టా బాలకృష్ణరెడ్డి చివరి వరకు నిలబడ్డారని అన్నారు. జిట్టా బాలకృష్ణ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నామన్నారు. వారి ఆకస్మిక మరణం ప్రజలకు తీరని లోటును మిగులుస్తుందని అన్నారు. జిట్టా బాలకృష్ణారెడ్డికి ఎమ్మార్పీఎస్ తరపున నివాళులు తెలియజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ,జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పియస్ రాష్ట్ర కార్యదర్శి ఇటికల దేవేందర్ మాదిగ,పీఎంఎస్ రాష్ట్ర కన్వీనర్ సుర్పంగ శివలింగం,యం యస్ పీ జిల్లా నాయకులు భూడిద జానీ మాదిగ,సీనియర్ నాయకులు సిరిపంగి సుభాష్ మాదిగ,సోమారపు శంకర్ మాదిగ, వంగూరి స్వామి మాదిగ, యం యస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు హరీష్ మాదిగ, మద్దూరి నర్సింగ్ రావ్ మాదిగ, మాస్కు నర్సింహ్మ మాదిగ,ముత్యాల లింగ స్వామి మాదిగ,అజ్మీరా గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవుల గంగయ్య కు నివాళులు అర్పించిన మందరి డేవిడ్ కుమార్



నాగారం,నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 6) మండల పరిధిలో ని డి. కొత్తపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఆవుల గంగయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మందరి డేవిడ్ కుమార్. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో ఎ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, డివిజన్ అధ్యక్షులు సంపేట కాశయ్య, కృష్ణమూర్తి,భయం లింగయ్య,కాసం వీరయ్య, నాతి ఉప్పలయ్య, రాజ్ కుమార్, సోమలింగం శ్రీదర్, దందోల్ ధనుంజయ, వీరచారి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని కాపాడండి




నమస్తే హైదరాబాద్ : భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి పురస్కరించుకుని ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను హాస్పిటల్ సిబ్బంది తో కలిసి పంపిణీ చేశారు . ప్రజలు అందరూ కూడా మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కృత్రిమ రంగుల వాడకాన్ని తగ్గించి నీటి కాలుష్యాన్ని అరికట్టాలని అందుకోసమే తన ప్రయత్నంగా మట్టి గణపతి విగ్రహాలను తమ ఫౌండేషన్ మరియు ఆర్కే హాస్పిటల్ ద్వారా పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు అందజేస్తున్నామని డాక్టర్ చావా రాజకుమార్ గారు డాక్టర్ చావా అశ్లేష గారు తెలియజేశారు.

# అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమం. ఐసీడీఎస్ సి డీ పీ ఓ దమయంత్రి






నమస్తే హైదరాబాద్ : లింగాల మండలం దారారం గ్రామంలో అంగన్వాడి సెంటర్లో 6 నెలలు దాటిన చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమం.బిఈ సందర్బంగా స్వరూప మాట్లాడుతూ ఆరు నెలలు దాటిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధాహారం మొదలుపెట్టవలెనని,తల్లి రోజు ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, గుడ్లు, పాలు, గింజ ధాన్యాలు తీసుకోవాలని మాట్లాడడం జరిగింది..బి ఈ కార్యక్రమంలో పాల్గొన్న..బల్మూర్ ప్రాజెక్ట్ ఐసీడీఎస్ సి డీ పీ ఓ దమయంత్రి సూపర్వైజర్ గిరిజ, విజయలక్ష్మి ,అంగన్వాడి టీచర్లు మరియు ఆయాలు పాల్గొనడం జరిగింది.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజించాలి

నమస్తే హైదరాబాద్ : వినాయక చవితి పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులని పూజించాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బాశెట్టి శ్రీధర్ సౌజన్యంతో ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసి ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పురస్కరించుకొని హానికరమైన రసాయనికా పదార్థలతో, రంగురంగుల తో తయారుచేసిన వినాయక విగ్రహాలను పూజి%శి%చాకుడదని, మట్టి వినాయకులనే పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాదం పాండు, గజ్జెల అమరేందర్, బాశెట్టి మనోహర్,




గజ్జెల శ్రీధర్, అపిశెట్టి సంతోష్, చీకటిమల్ల హరిబాబు, రేగూరి అమరేందర్ బెలిద లవకుమార్, బెలిద రాజు, చీకటిమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..